# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్
## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)



## గాయత్రి విద్యా ప్రశస్తి పథకం

**Gayathri Scheme for Academic Excellence (GS-AE)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) లిమిటెడ్ రాష్ట్రం లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం “గాయత్రి విద్యా **ప్రశస్తి** పథకం” (GS-AE) ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో చదువుతున్న కోర్సులో సర్వ ప్రథముడు (topper) గా నిలిచిన వారికి నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి నిర్ధారిత మొత్తాన్ని అందించి గుర్తింపు ఇవ్వబడుతుంది.

**ఆశయం**

2015-16 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి / ఇంటర్మీడియట్ లేక తత్సమానం /గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో విద్యా విషయిక విశిష్ట ప్రతిభ కనబరిచినందుకై, గుర్తింపు కలిగి పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లోని సర్వ ప్రథమునికి గుర్తింపు నివ్వటం.

**పరిధి**

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో ఎస్.ఎస్.సి / ఇంటర్మీడియట్ లేక తత్సమానం / గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 2015-16 విద్యా సంవత్సరంలో గుర్తింపు కలిగి పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లోని సర్వ ప్రథములకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి, అతని తల్లిదండ్రులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై, తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్లో నివసిస్తూ వుండాలి.
- 2015-16 విద్యా సంవత్సరంలో ఆ కోర్సులో రెగ్యులర్ విద్యార్థిగా వుండి తీరాలి.
- 2015-16 విద్యా సంవత్సరంలో పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో (ఎస్.ఎస్.సి / ఇంటర్మీడియట్ లేక తత్సమానం / గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరలో) ఆ కోర్సులో సర్వప్రథముడు (topper) అయి వుండాలి.
    - ఎస్.ఎస్.సి / ఇంటర్మీడియట్ లేక తత్సమానం మరియు గ్రాడ్యుయేషన్ లో సర్వ ప్రథములైన వారు ఆంధ్రప్రదేశ్ లో ఆ కోర్సును పూర్తి చేసి వుండాలి. అయితే వృత్తి విద్యా కోర్సు / పోస్ట్ గ్రాడ్యుయేషన్ లోని సర్వప్రథములు భారత్ లో ఎక్కడైనా ఆకోర్సును పూర్తి చేసి వుండవచ్చు. కాని వారి తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లోనే నివసిస్తూ వుండాలి.

- ఇదే ప్రయోజనంకోసం మరియే ఇతర ప్రభుత్వ పథకం క్రింద అభ్యర్థి ఎలాంటి సొమ్ము తీసుకుని వుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన విద్యార్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి.(www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
  - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు
  - విద్యార్థి 2015-16 విద్యా సంవత్సరంలో ఆకోర్సులో తమ పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో సర్వ ప్రధమునిగా నిలిచినట్లు సూచిస్తూ సదరు పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ అధిపతి జారీ చేసిన ధృవపత్రం.
  - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ / రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం
  - ఆంధ్రాబ్యాంకు లోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం కాపీ (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)
  - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
- ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించడానికి తుది గడువు 2016 సెప్టెంబరు 30 సాయంత్రం లోపు.

**ఎంపిక విధానం**

- దరఖాస్తుల పరిశీలన, వడబోత, అంతిమ ఎంపికను రాష్ట్రస్థాయి కమిటీ క్రింద తెల్పిన వర్గీకరణ ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించి చేస్తుంది:
  - అనాధ
  - ఒంటరి తల్లి
  - శారీరక వైకల్యం
  - బాలికా విద్యార్థిని
  - ఆర్థికంగా నిరుపేద
- క్రింద పట్టికలో సూచించిన విధంగా గుర్తింపుగా ఇచ్చే నగదు మొత్తం అర్హులైన దరఖాస్తుదారుల పొదుపు ఖాతాలకు బదిలీ చేయబడుతుంది:

| కోర్సు | నగదు మొత్తం |
|---|---|
| ఎస్.ఎస్.సి. (10వ తరగతి) | రూ. 7,500 |
| ఇంటర్మీడియట్ లేక తత్సమానం చివరి సంవత్సరం (పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. మొ.) | రూ. 10,000 |
| గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం | రూ. 15,000 |
| వృత్తివిద్యా కోర్సు లేక పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం | రూ. 20,000 |

- అర్హతలో / ఎంపిక ప్రక్రియలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది. వారి నిర్ణయమే అంతిమం.